చెన్నవరంపాలెంలో చోరీ

- చోరీ జరిగిన ప్రాంతంలో క్లూస్ టీం వేలిముద్రల సేకరణ

వరదయ్యపాలెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త వరదయ్యపాలెం మండలంలోని చెన్నవారిపాలెంలో జరిగిన చోరీ కేసులో గురువారం క్లూస్ టీం అధికారులు వేలిముద్రలు సేకరించారు. బుధవారం గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన విజయ్ కుమార్ అతను భార్య కంపెనీకి విధులకు వెళ్ళగా ఇంట్లో ఎవరూలేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి బీరువాలు దాచిన బంగారం, నగలు దొంగతనం చేసుకొని ఎత్తుకెళ్లారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తిరుపతి క్లూస్ టీం అధికారులు చోరీ జరిగిన ప్రాంతానికి చేరుకుని వేలు ముద్రలు సేకరించారు. తెలిసిన వ్యక్తులే చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆధారాలు సేకరించి తర్వాత దర్యాప్తు పూర్తి చేస్తామని వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున్ తెలిపారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సిఎం చంద్రబాబు రాకపై భద్రత

తిరుపతి,డిసెంబర్ 11ప్రభాతవార్త:

సంస్కృత విద్యాపీఠాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించనున్నారనే సమాచారంతో తిరుపతి జిల్లా పోలీసులు ముందస్తుగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం రాత్రి తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపుఎస్పీ రవిమనోహరచారి, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ ,డిఎస్పీలు, సిఐలతో కలసి సంస్కృత విద్యాపీఠం ప్రతినిధులతో కలసి సమావేశమయ్యారు. కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్న భద్రత మార్గదర్శకాలు, సిబ్బంది నియామకం వంటి కీలక అంశాలను క్షేత్రస్థాయిలో వివరంగా పరిశీలించారు.

అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాల్లో

ఆ పదిరోజులు భద్రతకే ప్రాధాన్యం

రద్దీ క్రమబద్ధీకరణపై ప్రణాళికలు

తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమలేశుని ఆలయంలో వైకుంఠద్వార దర్శనానికి ఆన్‌లైన్‌లో జారీచేసిన టోకెన్లతో తిరుమలకు వచ్చే భక్తుల భద్రత,ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్‌కెమెరాలతో నిఘా ఉంచుతున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. వైకుంఠ ఏకాదశిన ప్రముఖులతోబాటు భక్తులు కూడా తిరుమలకు రానున్నందున భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నియంత్రణ వంటి అంశాలపై గురువారం సాయంత్రం టిటిడి సివిఎస్‌ఓ కెవి మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రవిమనోహరచారి, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ, ఎస్‌బి సిఐ మద్దయ్యాచారి, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ పివిఎస్ రామకిశోర్,విఎస్‌ఓ సురేంద్రతో కలసి అలిపిరి టోల్‌గేట్, అలిపిరి పాదాలు, శ్రీనివాసమంగాపురం, శ్రీవారిమెట్టు తదితర ప్రాంతాలు ,క్యూలైన్ ఎంట్రీ పాయింట్లు, పార్కింగ్,భక్తులు చేరుకునే ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు.

తెలుగుదేశం, వైకాపాలకు చెరొక ఎంపిపి

సత్యవేడు వైస్ ఎంపిపి స్థానం దక్కించుకున్న వైకాపా - ఇండిపెండెంట్ల చేతికి రెండు ఎంపిపి స్థానాలు

చిత్తూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు గురువారం నిర్వహించిన ఎన్నికల్లో అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు చెరోక ఎంపిపి స్థానంను కైవసం చేసుకున్నాయి. అలాగే రెండు ఎంపిపి స్థానాలను ఇండిపెండెంట్లు దక్కించుకోగా, సత్యవేడు వైస్ ఎంపిపి స్థానంను ప్రతిపక్ష వైకాపా దక్కించుకుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఖాళీగా వున్న ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చిత్తూరు జిల్లాకు సంబంధించి విజయపురం ఎంపిపి స్థానంను శ్రీహరిపురం తెలుగుదేశం ఎంపిటిసీ డి.లక్ష్మీపతిరాజు ఎన్నికయ్యారు. అలాగే నింద్ర ఎంపిపి స్థానంను కొప్పేడు ఇండిపెండెంట్ ఎంపిటిసీ ఆర్.భాస్కర్‌రెడ్డి విజయం సాధించారు. అలాగే తిరుపతి జిల్లా పరిధిలో ఏర్పేడు మండల పరిషత్ అధ్యక్ష స్థానంను ఇండిపెండెంట్ ఎంపిటిసీ పి.ఆదిలక్ష్మీ కైవసం చేసుకున్నారు. అలాగే తిరుపతి జిల్లా పరిధిలో సత్యవేడు వైస్ ఎంపిపి స్థానంను ఆంబాకం వైకాపా ఎంపిటిసీ విడి శరవణన్ దక్కించుకున్నారు. అలాగే అన్నమయ్య జిల్లా పరిధిలోని తంబళ్ళపల్లి ఎంపిపి స్థానంను కోసువారిపల్లి వైకాపా ఎంపిటిసీ చిటికి శ్యామలమ్మ దక్కించుకున్నారు. ఎంపిపి, వైస్ ఎంపిపి ఎన్నికలను పక్కాగా నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం పక్కా ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు ఎంపిపి, వైస్ ఎంపిపి ఎన్నికలు జరిగిన మండల పరిషత్ కార్యాలయాల వద్ద పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

జనవాణికి 102 వినతులు

తిరుపతి విద్య, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 102 వినతులు అందాయి. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వీటిలో రెవిన్యూ విభాగానికి సంబంధించి 39 వినతులు వచ్చాయి. వీటిలో ఎక్కువ భాగం రేషన్ కార్డులు, ఇంటిపట్టాలు, ప్రభుత్వ భూఆక్రమణలకు సంబంధించినవి అన్నీ. కాగా మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 22 వినతులు అందాయి. పోలీస్ విభాగానికి సంబంధించి 9, డి ఎం ఎచ్ ఓ కు సంబంధించి 8 , టిటిడికి సంబంధించి 7, కలెక్టర్ కు సంబంధించి 3, ఆర్డీఓ కు ఒకటి, సబ్ రిజిస్టర్ కు ఒకటి, ఆర్టీసీకి ఒకటి, హౌసింగ్ కు సంబంధించి మూడు, టౌన్ ప్లానింగ్ కు సంబంధించి రెండు, మెప్మా కు సంబంధించి రెండు, విద్యా శాఖకు సంబంధించి ఒకటి, మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగానికి సంబంధించి ఒక వినతి ప్రజల నుంచి అందాయి. జనవాణి కార్యక్రమాన్ని ఇకపై నెలలో మొదటి శనివారం, మూడవ శనివారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అధికారులను సమన్వయం చేసుకుని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. అధికారుల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపి వాటి పరిష్కరిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. జనవాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, ఎస్పిడిసియల్ ఏడి ఆంజనేయులు,ఏఈ ఉమాపతి,మెప్మా సీఎంఎం కృష్ణవేణి, అలిపిరి ఎస్ ఐ లు లోకేష్,నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవత్సనాదీశ్వరుడి బాగోగులు చూసేదెవరు!?

-నిధులు పక్కదారితో ఎక్కడి పనులు అక్కడే !!



గోవత్సనాదీశ్వరుడి ఆలయ గోపురంపై మొలచిన మొక్కలు

పాలసముద్రం-ప్రభాతవార్త:

ఎంతో మహిమాన్వితమైన గోవత్స నాదీశ్వరుడి ఆలయం అభివృద్ధి,బాబోగులు చూసే వారెవరనేది పాలసముద్రం మండలంలో చర్చసాగుతోంది. మండలంలో ప్రసిద్ధి చెందిన అతి పురాతన ఈ ఆలయానికి సుమారు 500 సంవత్సరాల చరిత్ర ఉంది. తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఈ ఆలయం ఉండటంతో ఆలయంలో నిత్య పూజలు , ప్రతినెలా పౌర్ణమి ప్రత్యేక పూజలు, వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూంటారు . ఈ ఆలయానికి తమిళనాడు కు చెందిన పలువురు దాతల సహకారం ఉండడంతో కొంత ఆదాయం సమకూరింది. ఈ నిధులతోబాటు ప్రభుత్వం నుండి ఆలయ అభివృద్ధికి గత వైసిపి ప్రభుత్వం లోని నాయకులు కోటిరూపాయల వరకు నిధులు మంజూరుచేయించారు.ఈ నిధులతో ఆలయ గర్భగుడిని తొలగించి ఆ స్థానంలో ఆధునికంగా నూతన ఆలయాన్ని నిర్మిస్తామని ఉన్న డబ్బును నిరుపయోగం చేశారనేది ప్రధాన ఆరోపణలు. అయితే మంజూరైన డబ్బులు ఖర్చు చేశారు కానీ ఆలయ పనులు పూర్తి కాలేదని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.. గతంలో నిత్యకైంకర్యాలు జరుగుతున్న ఈ ఆలయాన్ని పడదోసి ,నూతనంగా నిర్మాణానికి పనులు మొదలైనా కాంట్రాక్టర్‌తో కలసి గత ఆలయ కమిటీ సభ్యులు నిధులు పక్కదారి పట్టించడంతో పనులు పూర్తి కాలేదని మండల ప్రజల ఆరోపణలు. అయితే ఆలయ నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ నిధులపై దర్యాప్తు జరిపి ఆవక తవక లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోని ఆలయ రాజగోపురం పున:నిర్మాణం పనులు పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రెడ్డివారి

శ్రీకాళహస్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి చెందిన రెడ్డి వారి గురువారెడ్డికి జిల్లా స్థాయి నామినేటర్ పదవి వరించింది ఆది నుంచి పార్టీ విధేయుడుగా ఉంటూ నందమూరి బాలకృష్ణ అన్యాయుడిగా పార్టీ విధేయు డుగా ఉన్న రెడ్డివారి గురవారెడ్డికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా పదవి వరించింది.రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల చైర్మన్ ప్రభుత్వం నియమించింది.గురువారం జరిగిన ఈ నియామకంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా రెడ్డి వారి గురువారెడ్డిని నామినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నా రు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన రెడ్డి వారి గురువారెడ్డి ని నామినేట్ చేశారు.జిల్లా స్థాయిలో గల గ్రంథాలయాల వాగుకు బాగుకు సేవ చేసే అవకాశం లభించింది. ఆది నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న గురువారెడ్డి రాష్ట్రస్థాయి పదవిని ఆశించారు. ఒకవేళ శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ పదవి బీసీలకు కేటాయిస్తే తనకే వస్తుందని ఆశించారు.కానీ కూటమి సర్దుబాట్లలో ఆ పదవి జనసేనకు వరించడంతో నిరాశకు గురయ్యారు. ఏర్పేడు మండలంలోని మారుమూల గ్రామానికి చెందిన వాడైన మండలంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణలో గురువారెడ్డి ఎంతో ఎంతో చొరవ చూపారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే గురువారెడ్డి కి ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి.అయినా వైకాపా వేధింపులకు తట్టుకొని నిలబడ్డారు. చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ నియమితులైన గురువారెడ్డి మీ పలువురు అభినందించారు.

ఏర్పేడు ఎంపిపి తెలుగుదేశం గూటికి

ఏర్పేడు,(శ్రీకాళహస్తిరూరల్) డిసెంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ఈ నేపద్యంలో గతంలో వైకాపా అదికారంలో ఉన్నపుడు అప్పటి శాసనసభ్యుడు చక్రం తిప్పి అన్ని ఎంపిటిసి పదవులకు ఏక గ్రీవంగా జరిపించుకున్నారు. దాంతో పంచాయతీ,ఎంపిటిసి జడ్‌పిటిసిలు ఏకగ్రీవమయ్యాయి. ఏర్పేడు మండలాద్యక్షపదవి గీతా అనే మహిళకు కేటాయించారు. ఆమె సుమారు 4 సంవత్సరాల ఆరునెలలు మండలాద్యరాలుగా కొనసాగారు.అయితే ఆమె రాజీనామాతో ఆ స్తానం ఖాలీ అయ్యింది. దాంతో తెలుగుదేశం పావులు కదిపింది.ఎలాగైనా ఈ అద్యక్షపదవిని తమ పార్టీకి దక్కించుకోవాలని ప్రణాళికలు రూపొందించారు. మరో ఆరు నెలలు కూడా లేని పదవిని తమ పార్టీ ఖాతాలో వేసుకోవాలని బావించారు. ప్రణాళిక ప్రకారం పావులు కదిపారు. గతంలో ఏకగ్రీవం చేసుకున్న వైకాపా నాయకునికి ఝలక్ ఇవ్వటానికి ప్రణాళిక రచించారు. వైకాపాలో ఉన్న 9 మంది ఎంపిటిసిలను 'తెలుగుదేశం పార్టీలో' చేర్చుకున్నారు. వారిలో మండలాధ్యక్షురాలి పదవి మహిళకు కాబట్టి 'ఆదిలక్ష్మీ' అనేమహిళ పంగూరు ఎంపిటిసిగా

ఉండగా ఆమెకు పదవి ఇస్తామంటూ ప్రకటించారు.

ఎంపిటిసిల రాజీనామా!

ఏర్పేడు మండలంలో 16 మంది ఎంపిటిసిలు కాగా వారిలో ముసలిపేడుకు చెందిన ఎంపిటిసి రమణమ్మ మృతి చెందగా ఓ ఎంపిటి రాజీనామా చేసారు. 14 మందిలో 9 మంది ని తెలుగుదేశం పార్టీలో చేర్చుకున్నారు. వారికి తెలుగుదేశం కండువా క ప్పారు.పార్టీ తీర్తం పోసి పార్టీలో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంపిటిసిల్లో గౌరీ,రేవతి,పద్మావతమ్మ, ఏ.రాదా, మునిరాజారెడ్డి,రవి,బి.శ్రీనివాసులు,కృష్ణవేణిలు వైకాపాకు రాజీనామా చేసి పార్టీలో చేరారు. ముందుగానే అనుకున్న రీతిలో శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి గురువారం నాటి సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యుడుగా హాజరయ్యారు. 14 మంది ఎంపిటిసిల్లో 9 మంది తెలుగుదేశం పార్టీకి మద్దతు ఉండటంతో తాము నిర్ణయించిన అభ్యర్తి ఆదిలక్ష్మీని మండలాద్యక్షురాలు చేసారు. ఆమెకు కండువా కప్పి శుబాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ సౌభాగ్యం, పార్టీ నాయకులు మాజీ జడ్‌పిటిసి పేరం దనంజయులు నాయుడు, పార్టీ అద్యక్షుడు పేరం నాగరాజు నాయుడు,శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అద్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు, బిజెపి రాష్ట్ర ఉపాద్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, పున్నారావు,సూరినాయుడు, శివశంకర్‌రెడ్డి, గాలి కృష్ణవేణి,గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు. నాలుగు మండలాల్లో ఒక మండలాన్ని చేజిక్కించుకున్న తెలుగుదేశం నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

మఠం భూముల్లో

మళ్లీ మొదలైన రగడ

పెద్దఎత్తున రౌడీ మూకలతో రియల్ దందా ఆరంభం

నకిలీపత్రాలతో హల్‌చల్....స్థానికల్లో ఆందోళన

తిరుపతిరూరల్,డిసెంబర్11 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ మండల పరిధిలోని హథీరాంజీ మఠం భూముల్లో మళ్లీ రియల్ దందా తెరపైకొచ్చింది. మఠం భూముల్లో జెసిబితో ప్రహరీ గోడ ఏర్పాటుకు గోతులు తీస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. పోలీసుల రంగ ప్రవేశంతో కొద్దిసేపు పనులు ఆపి, పోలీసులు వెళ్ళిన తర్వాత యధావిధిగా గుంతలు తీసారు. కొంతమంది వ్యక్తులు భూములను తమ సొత్తుగా చూపిస్తూ పనులు ప్రారంభించిన ఘటన స్థానిక ప్రజల్లో అగ్రహం నెలకుంది. సరిహద్దులు సరిగా లేని పత్రాలతో కోట్ల రుపాయాలు విలువ చేసే మఠం భూములు కాజేయటానికి సిద్దమయ్యారు. తిరుపతిరూరల్ మండలం అవిలాల గ్రామ లెక్కదాఖల 13లో గాంధీపురంలో ఉండే హథీరాంజీ మఠంభూములు ఉన్నాయి. ఇప్పటికే మఠం భూములు ఆక్రమణకు గురి కాగా మిగిలిన ఏకరా భూమిని కూడా కాజేయటానికి రియల్ వ్యాపారులు సిద్దమైనారని స్థానికులు తెలిపారు. స్థానికులుగా ఉండే కొందరు ఆ భూమిని కొనుగోలు చేసామని, అధికార దర్పంతో మందిమార్భలంతో ఆక్రమణ చేస్తున్నారని వాపోయారు. గాంధీపురంలోని పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

వైద్య విద్యా రంగాన్ని కాపాడాలి

- ఎంపీ గురుమూర్తి డిమాండ్

వెంకటగిరి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యా రంగంలో నెలకొన్న ప్రస్తుత సంక్షోభంపై పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాలలో బాగంగా అత్యంత ముఖ్యమైన ప్రజా సమస్యలు ప్రస్తావించే అధికరణ 377 కింద రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు. ప్రజల ధనంతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యను విస్తరించాలనే సదుద్దేశంతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేయడం జరిగింది. వీటిలో ఇప్పటికే 7 కాలేజీల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరికొన్ని చివరి దశలో ఉన్నాయని ఎంపీ గుర్తు చేశారు. అయితే, నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న కాలేజీలకు కూడా అనుమతులు ఇవ్వడంలో జరుగుతున్న అనవసర జాప్యం అత్యంత దురదృష్టకరమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాప్యం కారణంగా, ఈ విద్యాసంవత్సరంలో సుమారు 1000కి పైగా ఎంబీబీఎస్ సీట్లను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండటంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యాలు కేవలం లాభాపేక్షతో పనిచేస్తాయని, అదే జరిగితే పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు వైద్య సేవలు దూరమవుతాయని అన్నారు.

జనసేనపార్టీలో నేతల ఆధిపత్యపోరు

-వైసిపి నేతలకు వత్తాసంటూ లుకలుకలు

తిరుపతి,డిసెంబర్ 11ప్రభాతవార్త:

జనసేనపార్టీలో కొందరు నేతల తీరుతో పార్టీలోని ద్వితీయశ్రేణినేతల మధ్య కోల్డ్‌వార్ రగులుతున్నట్లు గుప్పుమంటోంది. ఏకంగా జనసేన పార్టీ పేరుచెప్పుకుని కొందరు వైసిపి నేతలకు వత్తాసుపలుకుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనంగా నాలుగురోజుల క్రిందట జనసేనాని,డిసిఎం పవన్‌కల్యాణ్ ఫోటోలు మార్ఫింగ్ చేసి కించపరుస్తూ వైరల్ చేయడాన్ని నిరసిస్తూ జనసేనపార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఏకంగా వైసిపి తీరుపై ఆగ్రహం కూడా వ్యక్తంచేశారు. అయితే డిసిఎంపైనే తప్పుడుగా కించపరచడాన్ని తప్పుపట్టి పోలీసులకు చెప్పినా కేసునమోదుకే పరిమితమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైసిపిలో కొందరికి జనసేనపార్టీలో మేమే కీలకమంటూ కొందరు పోలీసులకు హుకుం జారీచేసి తప్పుడు చిత్రీకరించిన వారికి అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పార్టీ అధినేత, డిసిఎంపైనే ఇలా చేసినా వైసిపికి మద్దతునిస్తున్న వారిపై పార్టీపరంగా ఎంతవరకు మంచిదనే వాదనలు ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. మరీ దీనిపై పోలీసులు కూడా మౌనమే మంచిదని భావిస్తున్నట్లు చర్చ.

డిఇఓగా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

చిత్తూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త: జిల్లా విద్యాశాఖ అధికారిగా రాజేంద్రప్రసాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిఇఓగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మీని ప్రభుత్వం కార్వేటినగరం డైట్ ప్రిన్సిపల్‌గా బదిలీ చేసి బుక్కపట్నం డైట్ ప్రిన్సిపల్‌గా వున్న రాజేంద్రప్రసాద్‌ను చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం డిఇఓగా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.

శ్రీసిటీ ఫేజ్2కు భూసేకరణ పనులు వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 11 ప్రభాతవార్త: శ్రీ సిటీ ఫేజ్ 2 కు సంబందించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు శ్రీ సిటీ ఫేజ్ - 2 కి సంబందించి వెబ్ ల్యాండ్, ఎల్ జి ఫేజ్1,2 పెండింగ్ భూసేకరణ పనులు, కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ 2, ఎల్ జి ఫేజ్ 1,2కు సంబందించి పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, సత్యవేడు వరదయ్యపాలెం తహసీల్దార్లు,ఆర్ఐ లు, విఆర్ఓ లు, కలెక్టరేట్ భూసేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనకు గ్రామసభ

శ్రీరంగరాజపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

శ్రీరంగరాజపురం మండలం వివిపురం పంచాయతీలోని ఆరిమాకులపల్లి, ఆరిమాకులపల్లి హరిజన వాడ, గంగమ్మగుడి, వడ్డిండ్లు, చకూరివారిఇండ్లు, పైనేని వారి ఇండ్లు, అంకనపల్లి, అంకనపల్లి ఆదిఆంధ్రవాడ, అంకనపల్లి హరిజనవాడ గ్రామస్తులు వివిపురం పంచాయతీ నుండి తమ గ్రామాలను వేరు చేసి ఆరిమాకులపల్లి పంచాయితీగా ఏర్పాటు చేయాలని గతంలో అర్జీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు పంచాయతీ విభజనపై గురువారం అధికారులు గ్రామసభ నిర్వహించి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించారు. ఈ సమావేశంలో ప్రజలందరు ముక్తకంఠంతో కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని అధికారులకు తమ అభిప్రాయంను వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి డిప్యుటీ ఎంపిడిఓ నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు సుబ్రమణ్యం నాయుడు, దాము నాయుడు, విజయేంద్రనాయుడు, యయాతి నాయుడు, హిమగిరినాయుడు, పైనేని మురళి, సుబ్రమణ్యం బోయడు, మురళి, సురేష్, ఢిల్లీ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

బిఆర్‌డి ఆస్పత్రిలో అరుదైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స

కుప్పం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలోని 75 ఏళ్ల వృద్ధురాలికి,55 ఏళ్ల వ్యక్తికి అరుదైన మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను ఒకేరోజు విజయవంతంగా నిర్వహించినట్లు ఆస్పత్రి ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. వెంకటేష్ (55), చంద్రిక (75) అనేవారు మోకాలి సమస్యతో బాధపడేవారన్నారు. వీరికి జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్స్ డా॥ రఫీక్, డా॥ సతీష్, డా॥ లోకేష్‌గౌడల నేతృత్వంలో శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోగులు ఆరోగ్యంగా కోలుకుంటున్నారన్నారు. కుప్పం పట్టణంలో అతి తక్కువధరకే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు అందుబాటులో తెచ్చామని డా॥ బిఆర్ సురేష్‌బాబు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఒటి సిబ్బంది ధనశేఖర్,చంద్ర, కార్తీక్, దివాకర్,రోహిత్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు న్యాయం చేస్తోంది సిఎం చంద్రబాబే

కుప్పం, డిసెంబర్ 11ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేస్తోంది సిఎం చంద్రబాబునాయుడేనని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కడ కార్యాలయంలో ప్రభుత్వం తరపున 430మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఇటీవలే సిఎం చంద్రబాబు మెయిన్ కేంద్రాలుగా మార్చారన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి మౌలిక వసతుల కల్పనకోసం లక్ష రూపాయలు మంజూరు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి బాగా లేకున్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఎప్పటికీ మంచే చేస్తుందన్నారు. ఇ-సైకిళ్లు కొనాలని ఎవరిపైనా ఎవరూ ఒత్తిడి చేయడం లేదని స్పష్టం చేశారు. ఇష్టం ఉంటేనే ఎవరైనా కొనుగోలు చేయవచ్చన్నారు. ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతా రాం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మండల అధ్యక్షులు రాజగోపాల్, సుబ్బు, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, కార్మిక బోర్డు మెంబర్ విశ్వనాథనాయుడు,కాణిపాకం డైరెక్టర్ వసంతమ్మ, సిడిపిఒలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో కెడిసి విద్యార్థుల ప్రతిభ

కుప్పం,డిసెంబర్ 11ప్రభాతవార్త

తిరుపతి ఎస్వీయు ప్రకటించిన డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో కుప్పం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినట్లు కాలేజ్ ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్ పేర్కొన్నారు. బికా ం(సిఎ)లో నమిత 9.32పాయింట్లు, అజీజున్నిసా 9.28, బిసిఎలో ధరణి 9.18, పూజ 8.72, బిబిఎలో హేమలత 9.07, దేవ వర్షిని 8.95పాయింట్లు సాధించారన్నారు. అలాగేబిఎస్సీ (కెమిస్ట్రీ)లో గీతిక 8.81, పావని 8.64, బిఎస్సీ (సిఎస్)లో సంతోష్8.26, భరత్ 8.11పాయింట్లతో ర్యాంకులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్ పర్సన్ శాంతనాగరాజ్, వైస్‌ఛైర్మన్ సాగర్ రాజ్,ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కుప్పం పిల్లలు విజేతలు

కుప్పం,డిసెంబర్ 11 ప్రభాతవార్త

నంద్యాల జిల్లా బనగానపల్లిలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఎపి షిటోర్యూ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో కుప్పంకు చెందిన పలువురు చిన్నారులు ఉత్తమ ప్రతి భ చాటి విజేతలుగా నిలిచారు. కుప్పం నుంచి 45 మంది చిన్నారులు ఈపోటీల్లో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో మొత్తం 24బంగారు, 17వెండి, 15కాంస్యపతకాలుసాధించారు. వీరినికరాటేమాస్టర్లనందకుమార్, సింగారవేలు, ప్రతాప్,దినేష్‌లుఅభినందించారు.

వెంకటాపురంలో శ్రీకాటేరమ్మ దేవి ఉత్సవాలు

శాంతిపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త మండలంలోని కర్లగట్ట పంచాయతీ వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న కాటేరమ్మ దేవి ఉత్సవాలు ఈనెల 12న శనివారం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు, పూజారి చలపతి తెలిపారు. ఈసందర్భంగా గణపతి ఆరాధన, కలశారాధన, నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమం,దుర్గాహోమం, అమ్మవారికి అలంకారం, అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియన్

పూతలపట్టు, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలో ఉన్న పి కొత్తకోట సమీపాన సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ కోమల ఆధ్వర్యంలో గర్భవతులను పరిచించి వారిని కాన్పుకు ఆసుపత్రి కే. రావాలని ప్రతి నెల 9వ తారీక క్రమం తప్పకుండ వచ్చి చూసుకోవాలని అత్యవస్సర అయినపుడు 108ను ఉపయోగించుకోవాలి అని తెలిపారు. ఆమె రోగులతో మాట్లాడుతూ హీమోగ్లోబెన్ పరీక్షలు బ్లడ్ షుగర్ గ్రూపింగ్ విడిఆర్ఎల్ హెచ్ఐవి హెచ్‌బి ఎస్ఏజి రక్త పరీక్షలు చేసుకోవాలి గర్భని సమయంలో పెరిగినబరువుని తగ్గించుకోవాడానికి సహకారిస్తుంది తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనాల అభివృద్ధి కమిటీ ఎన్నిక

గంగవరం, డిసెంబర్ 11 ,ప్రభాతవార్త :

పలమనేరు నియోజకవర్గ స్థాయి అంబేద్కర్ భవనాల అభివృద్ధి కమిటీని దళిత నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండలంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో దళిత నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలమనేరు నియోజకవర్గ అంబేద్కర్ భవనాల అభివృద్ధి అధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులు, కార్య దర్శిగా టి.రవి,కోశాధికారిగా రెడ్డిప్రసాద్, ఉపాధ్యక్షులుగా డివి మునిరత్నం,ప్రహ్లాద, వేలా యుధం, ఈశ్వర్ , కార్యదర్శులుగా కత్తిశీను,శివాడి గోవిందు, బంగ్లా రమేష్,వినోద్, బి.భాస్కర్, జేఈ. సుమంత్,పవన్ కుమార్, సుబ్రమణ్యం, అనిల్,కె.మోహన్‌బాబు, సురేష్‌గోపి కోఆర్డినేటర్లుగా ఆర్.రెడ్డెప్ప,ఓబులరాజు, టి.రెడ్డెప్పలను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు,కార్యదర్శులు,కోఆర్డినేటర్లు మాట్లాడుతూ..పలమనేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు గాను గంగవరం మండలంలో మాత్రమే అంబేద్కర్ భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు.గతంలో ప్రభుత్వం అంబేద్కర్ భవనం కోసం స్థలంతో పాటు నిధులను కూడా కేటాయించి భవనం నిర్మించారని తెపారు. అంబేద్కర్ భవనానికి చెందిన ఖాళీ స్థలాన్ని కొందరు కబ్జా కోరులు కబ్జా చేయడానికి ప్రమత్నిస్తున్నారని,పోలీస్ స్టేషన్‌కు కూతవేట దూరంలో ఉన్న భవనం ప్రాంగణంలో కొందరు ఆకతాయిలు రాత్రి సమయాల్లో చీకటి కార్యకలాపాలు,అసాంఘీక కార్యకలాపాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు.కబ్జాకోరుల నుండి అంబేద్కర్ స్థలాన్ని రక్షించి,చీకటి కార్యకలాపాలను సాగిస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని తాహశీల్దార్ రేఖకు,పోలీసులకు నూతన కమిటీసభ్యులుపిర్యాదుచేశారు.ఈకార్యక్రమంలోకమిటీసభ్యులుడేవిడ్,ఆనంద, వంశీ, వినోద్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

పూతలపట్టు, డిసెంబర్ 11, ప్రభాతవార్త

పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు సిఐ గోపి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్, పొగాకు బాల్య వివాహాల గురించి మహిళలపై బహిరంగ వేధింపులు గురించి అవగాహన కల్పిస్తూ నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులు ఏ విధంగా మెలగాలో పొగాకు మత్తు పానీయాలకు ఏ విధంగా దూరంగా ఉండాలో విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి పూర్తిగా వివరించారు. ఈ సమావేశంలో సుమారు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండు స్కూటర్లు ఢీ : ఉపాధ్యాయుడికి గాయాలు

చౌడేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని భవిత ఉపాధ్యాయుడికి గాయాలైన సంఘటన గురువారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. సోమల మండలం ఎర్రనాగులపల్లికి చెందిన రామ్మోహన్(49) స్థానిక భవిత కేంద్రంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో సాయంత్రం స్కూటర్‌పై ఇంటికి వెళుతుండగా సంతగేటు-ఆమినిగుంట మార్గంలోని కందికుంట కట్టపైకి రాగానే ఎదురుగా వస్తున్న పులికోనవంక సురేంద్ర టూవీలర్ రెండు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయుడు రామ్మోహన్ కాలు విరిగిపోగా, సురేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ ఇద్దరినీ స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ రామ్మోహన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 108సేవల ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆధునిక యాజమాన్య పద్ధతులతో పాడిపరిశ్రమ అభివృద్ధి

చౌడేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఆధునిక యాజమాన్య పద్ధతులను పాటించి పాడి పరిశ్రమను అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని పుంగనూరు పశువైద్యాధికారి మనోహర్ అన్నారు. చౌడేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, ఏఎల్‌డిఏ సంయుక్తంగా పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. లింగ సోర్టెడ్ సెమన్, ఏడాదికొకదూడ వంటి వాటిపై అవగాహన కల్పించారు. దూడల్లో నట్టల నివారణ మందును తాపించి, బాహ్య పరాన్న జీవుల నిర్మూలనకు బ్యూటాక్స్‌స్ప్రే చేయించారు. గర్భకోశ పరీక్షలు చేసి, ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్ల నందించారు.మండలపశువైద్యాధికారి పవన్‌కుమార్, సిబ్బంది రెడ్డిప్రసాద్, సురేంద్ర, గోవర్ధన్, అనూషా, పాడి రైతులు పాల్గొన్నారు.

స్కూటర్ బోల్తా : వృద్ధుడికి గాయాలు

చౌడేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త స్కూటర్ బోల్తాపడి వృద్ధుడికి గాయాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని ఎ.కొత్తకోట పంచాయతీ ఎస్.అగ్రహారంకు చెందిన వెంకట్రామయ్య(65)దేవాలయాల వద్ద కాపలాదారుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సొంతపనిపై చౌడేపల్లికి వచ్చి చౌడేపల్లి-పలమనేరు ప్రధాన రహదారి శెట్టిపేట పల్లంలో టూవీలర్‌పై వెళుతుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమా దంలో వృద్ధుడికి చెయ్యి విరిగింది. గుర్తించిన స్థానికులు చౌడేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆర్‌డిఎస్‌ఎస్ విద్యుత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రాజెక్టు సీజీఎం రమణ దేవి

వెదురుకుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త : ఆర్‌డిఎస్ ఎస్(పునరుద్ధరించిబడిన పంపిణీ రంగ పథకం) విద్యుత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఎస్‌ఎస్ ప్రాజెక్టు ఛీఫ్ జనరల్ మేనేజర్ రమణ దేవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెదురుకుప్పం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కమ్మకండిగ, పాతగుంట, గొడుగుచింత ఫీడర్లు ఇరవై నాలుగు గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరా కొరకు ఏర్పాటు చేసిన ఫీడర్లను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు అభివృద్ధి పరచడంమే లక్ష్యంగా ఆర్‌డిఎస్‌ఎస్ ద్వారా నాణ్యమైన విద్యుత్ అందజేయడం లక్ష్యంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రజలు గుర్తించి నూతన విద్యుత్ తీగలు అమర్చుతున్న క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరించాలని చెప్పారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ వారు తీగలే అమర్చడం వేగవతంగా చేయడంతో పాటు ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేపట్టుతున్నారని అభినందించారు. అనంతరం తంగేళిమిట్ట, మారేపల్లె దళితవాడ పరిసరా ప్రాంతాలలో అమర్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి, ఈఈ కన్‌స్ట్రక్షన్ చిత్తూరు భాస్కర్ నాయుడు, ఆపరేషన్ ఈఈలు సురేష్ బాబు, బాబు, డిఈఈ మాధవరావు, రాఘవ కన్‌స్ట్రక్షన్ మేనేజర్ యర్రసాని ఢిల్లీ రెడ్డి, క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ నాలుగవ వార్షికోత్సవం

సదుం, డిసెంబర్ 12 ప్రభాతవార్త వామ్తుండల పరిధిలోని సదం యర్రాటివారి పల్లి మార్గంలో భాస్కర రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కన్నెమూల వినాయక స్వామి దేవస్థానంలో ఆలయ నాలుగోవ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతిపూజ ,పుణ్యాహ వాచనం, మాతృక పూజ ,సంకల్పం, రక్షాబంధనం నిర్వహించారు. అనంతరం శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. కలశస్థాపన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అగ్ని ప్రతిష్టాపన జరిపించారు. అనం తరం గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ పూజలు జరిపించారు. మహా మంగళహారతి, మహా మంత్రపుష్పం జరిగిపోయిన తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరంగా అన్నదానం జరిపించారు. కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, కరెంట్ బాబు, కల్లూరు సురేందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి గారి రాజా రెడ్డి,సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, నడిగడ్డ ఎస్ జి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి : యుటిఎఫ్

పలమనేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త: సర్వీసులో వున్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ డిమాండ్ చేశారు. దీనిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నాచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసులో వున్న టీచర్లు అందరూ రెండేళ్ళ లోపు టీచర్ ఎలిజిబిలిటీ (టెట్) తప్పనిసరిగా పాస్ కావాలని లేదంటే వారిని సర్వీసు నుండి తొలగిస్తామని 2025 సెప్టెంబర్ 1న గౌరవ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఐతే ఈ తీర్పు 2011కు ముందు రిక్రూట్ అయిన వారికి మాత్రమే వర్తిస్తుందన్న కారణంగా మన రాష్ట్రంలో దాదాపు దాదాపు లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాసి పాస్ కావాల్సి ఉందన్నారు. దీనిపై ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని సుప్రీం కోర్టు తీర్పుపై మన రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని తెలిపారు. ఐతే రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర జాప్యం చేస్తోందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీం తీర్పుపై విద్యా హక్కు చట్టంలో తగు మార్పులు చేయాలని సూచించారు. అనంతరం ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. జిల్లా నాయకులు ప్రకాష్, కృష్ణమూర్తి, బాబు, ప్రసన్న కుమార్, డివిజన్ నాయకులు రామ్మోహన్, హరిప్రసాద్, సాలేహా, ఆరిఫ్, మునిరాజా, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దారి దురాక్రమణపై ఆర్డీఓకు ఫిర్యాదు

పలమనేరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త: పలమనేరు మండలం కొలమాసనపల్లె పంచాయితీ సాకేపూరు వద్ద దారి దురక్రమణకు గురైందని గ్రామస్తులు గురువారం ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు అధికార బలంలో దారి ఆక్రమించుకొని పునాదులు వేస్తున్నారని ఆరోపించారు. రెండు గ్రామాలకు వెళ్ళే ఈ దారి ఆక్రమణకు గురైతే వెళ్ళడానికి వేరే దారి లేదన్నారు. దీనిపై నిలదీస్తే దిక్కున్న చోట చెప్పుకోండని బెదిరిస్తున్నారని అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

బైరెడ్డిపల్లి ఎస్సైగా చందన ప్రియ బాధ్యతల స్వీకరణ

బైరెడ్డిపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త: బైరెడ్డిపల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్గా గురువారం కే.బి చందన ప్రియ బైరెడ్డిపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ట్రైని ఎస్సైగా ఉన్నటువంటి జయశ్రీ బదిలీపై అనంతపురం కు వెళ్లడంతో చిత్తూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఈమెను బైరెడ్డిపల్లి మండలానికి నియమించడం జరిగినది.నూతన ఎస్సై మాట్లాడుతూ బైరెడ్డిపల్లి సర్కిల్లో శాంతి భద్రతలును ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచి ఎటువంటి అశాంతికి తావు ఇవ్వకుండా విధి నిర్వహణలో పనిచేస్తానని తెలియజేశారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

తవణంపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త: కుటుంబ కలహాల కారణంగా వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎగువ తడకర గ్రామ పంచాయతీ బాపినాయుడుపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. బాపినాయుడుపల్లె గ్రామానికి చెందిన మాణిక్యం కుమారుడు సురేష్(35) అనే వ్యక్తికి శ్రావణకుమారి అనే మహిళతో గత కొంతకాలం క్రితం వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో వీరి మధ్య తరచు కలహాలు రేగుతుండటంతో బుధవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని సురేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తవణంపల్లి పోలీసులు తెలిపారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

కుప్పంలో గ్రామీణ ప్రాంతాలకు 8వేల ఎల్ఇడి లైట్లు

- ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

- ప్రజలకు జవాబుదారితనంతో పనిచేయాలి !!

కుప్పం,డిసెంబర్ 11 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు కడద్వారా 8వేల ఎల్ఇడి సెన్సార్ లైట్లు అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు,ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్,టిటిడి డైరెక్టర్ రాజగోపాల్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మండల అధ్యక్షుడు రాజ గోపాల్, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు తదితరులతో కలసి కుప్పం మండల పంచాయతీకార్యదర్శులకు సోలార్ లైట్లను పంచాయతీల వారీగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, నేతలు ప్రజలకు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు గ్రామాల్లో సరైన సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా పంచాయతీకార్యదర్శులు, విఆర్వోల పనితీరు మారాలని పేర్కొన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టారన్నారు. ప్రస్తుతం గ్రామాలకు ఇస్తున్న ఎల్ఇడి లైట్లకు సెన్సర్ ఏర్పాటుచేశామన్నారు. పగలు, రాత్రి వాటంతట అవే పనిచేస్తాయన్నారు. విద్యుత్‌ను వృధా చేయరాదని ఆదాచేయాలని సూచించారు.కార్యక్రమంలో కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, ఏరియా ఆస్పత్రి వైస్ ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కాణిపాకం డైరెక్టర్ వసంతమ్మ, నేతలు సుబ్బు,హైదర్ వలీ, ధనశేఖర్, మహేంద్ర, జెఎంసి మురళి, ఇఆర్‌బి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అమ్మొద్దు... ఇది తొలి హెచ్చరిక

కమిషనర్ మధుసూదన్ రెడ్డి

పుంగనూరు రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్లాస్టిక్ విక్రయించవద్దు ప్లాస్టిక్ విక్రయించవద్దు.. ఇకపై పట్టుబడితే, దుకాణాల లైసెన్సు రద్దు చేస్తా.. టేక్ కేర్ అంటూ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి హెచ్చరిక జారీ చేశారు. గురువారం పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ శాఖ సిబ్బంది పలు ప్రాంతాలలో దుకాణాలలో ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు నిర్వహించారు. అయితే ప్రతి దుకాణంలోనూ ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ గ్లాసులు ప్లాస్టిక్ వస్తువులు విరివిగా విక్రయిస్తుండడం చూసి ఆయన హెచ్చరికలు జారీ చేశారు. పట్టణాప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగించే ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ఇతర నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సానిటరీ ఇన్స్పెక్టర్ ముని వెంకటప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు వివిధ దుకాణాలపై అకస్మిక తనిఖీలు చేపట్టాయి. దాడుల సందర్భంగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస

తిరుపతి డివిజన్

సెక్యూరిటీ సిబ్బంది నిజాయితీ

శ్రీకాళహస్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో గుంటూరు పట్టణ వాస్తవ్యులు అన్నం మురళి సత్యనారాయణ వారు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని క్యూలైన్లో వస్తుండగా చేతిలో ఉన్న పరుసును చేజార్చుకున్నారు. దేవస్థానం ప్రాంగణంలో ఉన్న పర్సును గమనించిన సెక్యూరిటీ సిబ్బంది జి.నీలా ఎస్ఫిఎఫ్ సిబ్బంది వారికి సమాచారం అందజేశారు. సిబ్బంది పర్సును తనిఖీ చేయగా సుమారు యాభై వేల రూపాయలు, భక్తులు ఆధార కార్డులను గుర్తించిన నీలా సిబ్బంది మైక్ అనౌన్స్మెంట్ చేయించారు. మైక్ అనౌన్స్మెంట్ విన్న భక్తుడుని సిబ్బంది దగ్గరకు వచ్చి తగిన ఆధారాలు చూపించారు, పోగొట్టుకున్న పర్సును భక్తుడికి దేవస్థానం సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేశారు. ఈ మేరకు భక్తుడు ఆనంద వ్యక్తం చేస్తూ ప్రైవేట్ సెక్యూరిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ,సిబ్బంది చంద్రమోహన్ రెడ్డి, పీరారెడ్డి, మస్తాన్ రావు, నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

శ్రీకాళహస్తి రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భ ంగా గురువారం ఏర్పేడు మండలం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ప్రేమలత అధ్యక్షత వహిం చారు. ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులను ఉద్దేశించి భవితా కేంద్రంలో అందించు విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోమని సూచనలు చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఐ ఆర్ టి టీచర్స్ ఏర్పేడు మండలంలో దివ్యాంగులకు 40 మంది విద్యార్థులకు అలవెన్స్ పదిమంది విద్యార్థులకు వారి లోపాలను సరి చేసేఉపకరణములను అందించడం జరిగినదని వారు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ను సర్టిఫికెట్స్ ను ఎంఈఓ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలోనే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలు దివ్యాంగుల పి పి స్వర్ణలత, పి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు రత్నం పాఠశాల వారి చేయూత

శ్రీకాళహస్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త శ్రీకాళహస్తి పట్టణంలో డాక్టర్ కిషోర్ రత్నం పాఠశాలలో ప్రతి ఏడాది నిర్వహించే "హ్యాండ్స్ టూ హ్యాపీనెస్" కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం, మెప్మ వారి పట్టణ నిరాశ్రయులు వసతిగృహం నిర్వహిస్తున్న యువతరం సేవా సమితి వారికి నిత్యవసరాలు గురువారం అందించారు. ఆమెరకు యువతరంసేవాసమితికిపాఠశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి బియ్యం, గోధుమపిండి, పప్పు ధాన్యాలు పప్పులు మొదలైన నిత్యవసర వస్తువులను వితరణగా అందించారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ

శ్రీకాళహస్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త

11వ వార్డు మాజీ కౌన్సిలర్ మహాభాష ఆరోగ్యం బాగా లేనందున వారిని గురువారం మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, .షేక్ సిరాజ్ భాష. రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు .పఠాన్ ఫరీద్ , పెరుమాళ్,పగడాల రాజు, యోజకవర్గ యువజన అధ్యక్షులు, శ్రీవారి సురేష్, చంద్ర ,పులి రామచంద్ర,షేక్ జూమ్లేష , షేక్ అస్లం,రమేష్, జీవీకే రెడ్డి, జి.విజయ్కుమార్,బుల్లెట్ జై శ్యామ్,కామి వెంకటేష్,షేక్ సాదిక్,టౌన్ యువజన అధ్యక్షులు,ముని కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్థంభాలను ఆక్రమించుకుంటున్నా పట్టించుకోని అధికారులు

తొట్టంబేడు, డిసెంబర్ 10 ప్రభాతవార్తవిద్యుత్ శాఖ కార్యాలయం ఉన్న కూత వేటు దూరంలో విద్యుత్ స్థంభాలను ఇళ్ళలోపల ఏర్పాటు చేసుకొని నిర్మాణాలు జరుపుకుంటున్నా విద్యుత్ శాఖకు కనబడటం లేదు. ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోలేదంటే ఆ శాఖ పని తీరు ఏమిటో అర్థమౌతుంది. ధర్మరాజుల స్వామి ఆలయం సమీపంలో విద్యుత్ శాఖ కార్యాలయం పక్కన ఆక్రమణలకు పాల్పడుతూ దుకాణాలు ఏర్పాటు చేసుకొని, టిఫిన్ షాపులు, బిర్యాని ఎసెంటర్లు ఏర్పాటు చేసుకుంటుంటే పట్టించుకునే దిక్కులేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఆక్రమణలు ఏదో మారు మూల కాదు. శ్రీకాళహస్తి-చెన్నై హైవే రోడ్డు పక్కన రెవెన్యూ,విద్యుత్ శాఖల కన్నుల ముందే ఆక్రమణలు జరుగుతున్నా పట్టించుకునే స్థాయి లేదు. రెండు శాఖల అధికారులు ఆక్రమణలుజరుగుతున్న ప్రాంతం నుంచే సాగుతున్నా కనబడటం లేదా? అని చర్చించుకుంటున్నారు. ఇక ఇక్కడ ఆక్రమణ దారులు కాలువలపై నిర్మాణాలు చేస్తున్నా వర్షం వస్తే నీళ్ళు ముందుకు సాగకున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో ఇక్కడ చినుకు పడితే చక్కటి సిమెంటు రోడ్ల మీద నీరు నిలిచి దొమల ఉత్పత్తి కేంద్రంగా మారుతుంది. అంతేకాక చక్కటి సిమెంటు రోడ్లు గతుకుల మయంగా మారుతున్నా ఆర్అండ్బి శాఖకు పట్టడం లేదు. ఇన్నిశాఖల కళ్ళముందే ఆక్రమణలు జరుగుతున్నా పట్టించుకోవటం లేదంటే పరిస్థితి అర్థమౌతుంది.

నిరుపేద కార్మికుని ఆదుకోండి

శ్రీకాళహస్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో విద్యుత్ విభాగ కార్మికుడిగా పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన రాము విద్యుత్ దీపాల పునరుద్ధరణ పనులలో భాగంగా పనిచేస్తున్నప్పుడు ప్రమాదానికి లోనై గాయపడి గురువారం ఎంజీఎం హాస్పిటల్ నందు ఆపరేషన్ చేసిన సందర్భంగా కార్మికుని కలిసి ఏ పరిస్థితుల్లో ప్రమాదం ఎలా జరిగిందని తెలుసుకోవడం కోసం అక్కడ ఉన్న డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించమని కోరారు. అయితే ఈ సందర్భంగా ఆలయ ఈవో బాపి రడ్డి ఈ నిరుపేద కార్మికుడి విషయంలో అన్ని విధాల ఆదుకుని ఆ కుటుంబానికి అండగా దేవస్థానం నిలవాలనిసి పత్రిక ద్వారా తెలియజేస్తున్నాను. అంత పెద్ద లేడర్ పంపించినప్పుడు నలుగురు కార్మికులు పంపించాల్సి ంది. ఇద్దరితో చేయడం వలనే ఈ ప్రమాదం జరగడం జరిగింది కాబట్టి మానవతా దృక్పథం భావించి ఆ కుటుంబాన్ని పూర్తిగా ఆదుకొని వైద్యానికి అయ్యే ఖర్చు కూడా దేవస్థానం భరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి నెలవారి జీతభత్యాలు వచ్చే విధంగా కమిషన్ ఆర్డర్ తీసుకురావాలని ఈ సందర్భంగా ఈవో గ కోరారు. రాముని పరామర్శించిన వారిలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు సురా సురేష్, ప్రసాద్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త తహశీల్దార్ జనార్ధన్రాజుకు శుభాకాంక్షలు తెలిపిన రేషన్ డీలర్స్

తిరుపతిరూరల్, డిసెంబర్11 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలంగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్రాజుకు రేషన్ డీలర్స్ అసోషియేషన్ తరపన రాష్ట్ర కార్యధర్శి గుత్తా కోటేశ్వరనాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రేషన్ డీలర్స్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ హేమలత, లక్ష్మణరావు, పార్థసారధి, మునికృష్ణారెడ్డి, దొరస్వామియాదవ్, మునిశేఖర్, నరేష్, శివారెడ్డి, శ్రీధర్రెడ్డి, భానుమతి, లక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో రెరా చట్టం 2016పై అవగాహన సదస్సు

తిరుపతి విద్య డిసెంబర్ 11ప్రభాత వార్త

తిరుపతి రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యతాయుత నడతలను పెంపొందించేందుకు రియల్ ఎస్టేట్ రెగ్యులైజేషన్ అథారిటీ ఆధ్వర్యంలో రెరా చట్టం 2016 పై అవగాహన సదస్సు గురువారం ప్రైవేట్ హోటల్లో నిర్వహించారు. రియల్ ఎస్టేట్ రెగ్యులైజేషన్ అథారిటీ రంగంలో వినియోగదారుల రక్షణకు రెరా కీలకమని ఏపీ రేరా ఛైర్పర్సన్ ఏ. శివారెడ్డి పేర్కొన్నారు. బిల్డర్లు, డెవలపర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, ఇంజినీర్లు, గృహ కొనుగోలుదారులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెరా లక్ష్యాలు, ప్రాజెక్టుల తప్పనిసరి నమోదు, పారదర్శకత నిబంధనలు, కొనుగోలుదారుల హక్కులు, సమయపాలన, నాణ్యత భరోసా, ఫిర్యాదు ప్రక్రియ, అనుసరణలో లోపాలపై జరిమానాలు వంటి అంశాలపై వివరించారు. సంభాషణా సెషన్లో పాల్గొన్న వారు ప్రశ్నలు అడిగి నిపుణుల నుండి స్పష్టీకరణలు పొందారు. ఈ కార్యక్రమంలో రేరా సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు, ఎం. వెంకటరత్నం, డి. శ్రీనివాసరావు, జే. కులదీప్ మరియు డైరెక్టర్ కే. నాగ సుందరి పాల్గొన్నారు.

డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

తిరుపతి విద్య డిసెంబర్ 11ప్రభాత వార్త శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని రెగ్యులర్ డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు 2025 మే నెలలో రాసిన విద్యార్థుల ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి. విద్యార్థులు తమ ఫలితాలను/ ద్వారా చూడవచ్చని యస్వీయూ పరీక్షల డీన్ ఆచార్య సురేంద్ర బాబు తెలిపారు.

రైతులందరికీ పారదర్శకంగా యూరియా సరఫరా

వ్యవసాయ అధికారి మమత

రామచంద్రాపురం, డిశంబర్ 11 ప్రభాతవార్త: రైతులందరికీ పారదర్శకంగా యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. గురువారం రాయలచెరువు పేటలో ఎరువుల వినియోగంపై రైతులతో అవంగాహనా కార్యక్రమం నిర్వహించారు. వరి పంటకు మొదటి విడత ఎకరాకు 30 కేజీలు యూరియాను మాత్రమే వినియోగించాలన్నారు. మండలంలో ఎక్కువ సంఖ్యలో సన్న చిన్నకారు రైతులు వున్నందున వారికి ఒక బస్తా యూరియాను సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో 1400 ఎకరాలలో వరిపంట సాగు చేసే అవకాశం వుందన్నారు. యూరియాను బ్లాక్ మార్కెటింగ్కు తరలించినట్లు ఆరోపించడం అవాస్తవమన్నారు. దళారీల ద్వారా యూరియా అమ్మడం గానీ, రాజకీయ నేతల చేతల ద్వారా గానీ పంపిణీ చేయలేదన్నారు. రైతులే స్వచ్ఛంధంగా వచ్చి యూరియాను కొనుగోలు చేసుకోవడం జరిగిందన్నారు. ఎంఎల్ఏ పులివర్తి నాని ఆర్ఎస్కెల ద్వారా 2255 బ్యాగుల యూరియాను అందించడం జరిగిందన్నారు. పంటలు పండించే రైతులకు యూరియాను అందించడం జరిగిందన్నారు.

నిండ్ర ఎంపీపీగారెడ్డివారి భాస్కర్రెడ్డి

నిండ్ర, డిసెంబరు 11 ప్రభాతవార్త: నిండ్ర ఎంపీపీగా కొప్పేడు ఎంపీటీసీ సభ్యులను రెడ్డివారి భాస్కర్రెడ్డిని ఎన్నుకున్నారు. గురువారం మండలకేంద్రంలో భాగంగా ఉన్న ఎంపీపీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో కొప్పేడు ఎంపీటీసీ సభ్యులు రెడ్డివారి భాస్కర్రెడ్డి,కావనూరు ఎంపీటీసీ సభ్యులు పోటీపడగా, వీరు ఇరువురు సభ్యులకు సమానమైన ఓట్లు రావడంతో నగరి ఆర్డీవో అనుపమ డిప్ పద్ధతి ద్వారా రెడ్డివారి భాస్కర్రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల సమయంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగనీయకుండా నగరి రూరల్ సీఐ భాస్కర్ దిట్టమైన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దశరథవాసు, నాగభూషణంరాజు, వెంకటేశ్వరులు చౌదరి, జయచంద్రారెడ్డి, భాస్కర్, మనోహర్నాయుడు, శివలింగం, లోకేష్నాయుడు, విజయకుమార్, జయరామయ్య, రాము,బాబుయాదవ్, రఘుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కళత్తూరు బాధితులను ఆదుకోవాలి - సీపీఎం డిమాండ్

కేవీబీ పురం, డిసెంబరు 11 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని కళత్తూరు గ్రామస్తులు సర్వస్వం కోల్పోయి నెల రోజులు దాటుతున్నా వారు నష్టపోయిన మేరకు పరిహారం చెల్లించకపోవడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆరోపించారు. కళత్తూరు బాధితులు గురువారం జిల్లా కలెక్టర్ని కలసి తమకు పరిహారం సక్రమంగా అందలేదని ఇచ్చిన పరిహారం ఏ మాత్రం సరిపోదని తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. వారు తెలిపిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వాస్తవాలను తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేటట్లు జిల్లా కలెక్టర్ కృషి చేయాలని సీపీఎం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఇచ్చే పదివేలు పరిహారం వారు నష్టపోయిన దానితో పోలిస్తే ఏ మాత్రం సరిపోదని, కనీస పరిహారంగా మూడు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి జనార్ధన్, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, కమిటీ సభ్యులు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి వెంకటేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, సీఐటీయూ నాయకులు గురవయ్య, గ్రామ యువకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్స్ అందజేసిన కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 11 ప్రభాత వార్త: మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు నూత న శాంసంగ్ 5బి మొబైల్స్ అందజేయడం జరిగిందని జిల్లాకలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్తెలిపారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మంది రంలో 2,492 మంది అంగన్వాడీ కార్యకర్తలకు (తిజూజూ), 97 మంది సూపర్వైజర్లకు, మరియు 12 మంది బ్లాక్ కోఆర్డినేటర్లకు నూతన శాంసంగ్ 5బి మొబైల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సంక్షేమం, పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కొ ఆర్డినేటర్ లకు 5బి మొబైల్ ఫోన్లను అందజేయడం జరిగిందని, అంగన్వాడీ కార్యకర్తలు విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి వసంత బాయి, నోడల్ ఆఫీసర్ వాసంతి, రేణిగుంట సిడిపిఓ కృష్ణవేణి మరియు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

భాకరాపేట డిసెంబర్ 11 ప్రభాతవార్త

:చిన్న గొట్టిగల్లులో రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఎర్ర వారి పాలెం మండలం కోటకాడపల్లి సచివాలయ సర్వేయర్ షణ్ముఖ ప్రియా దుప్పట్లను,పండ్లను గురువారం పంపిణీ చేశారు చలికాలం కావడంతో చలికి వృద్ధులు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో వృద్ధాశ్రమంలో ఉన్న 30 మంది వృద్ధులకు పంపిణీ చేశారు షణ్ముఖ ప్రియాను వృద్ధులు అభినందించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీ పతి నాయుడు తదితరులు పాల్గొన్నారు

గురుభక్తిని చాటుకున్న హర్షవర్ధన్

ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్), డిసెంబర్ 11 ప్రభాతవార్త ఏర్పేడు మండలం మడిబాకగ్రామ పంచాయతీ రాజుల కండ్రిగ ఆదర్శ ప్రాథమిక పాఠశాల రత్న కుమార్ శిష్యుడైన హర్షవర్ధన్అంధుడు (చూపులేని వాడు) అతనికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ స్కేటింగ్ విభాగం నందు సాధిం చారు. ఇందులో భాగంగా గురువును కలవాలని ఆత్రుతతో రాజులకండ్రిగ పాఠశాలకు వచ్చి పాదాభివందనం చేసి తన గురువుకు ధన్యవాదములు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తనను గుర్తు చేసుకొని నేను విద్య చెపుతున్న పాఠశాలకు విచ్చేయడం నాకు గర్వకారణం అన్నాడు. హర్షవర్ధన్ కి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ రావడం నాకు చాలా గర్వకారణం అన్నాడు. పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ చంగల్ రాజు.. గారు గ్రామ పెద్దలు సాంబశివరావు ,మురళి రాజు చిరంజీవి హర్షవర్ధన్ ని పాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల సరస్వతి ఉపాధ్యాయులు సుభాషిని,అరుణ్ కుమార్లు ఉన్నారు.

ప్రయాణీకుల భద్రతకు అత్యున్నత ప్రమాణాలు -రాపిడో

తిరుపతి,డిసెంబర్ 11ప్రభాతవార్త:

ప్రయాణీకుల భద్రత, సాఫీగా గమ్యస్థానాలు చేర్చడంలో ముఖ్యంగా మహిళలకు తగిన గౌరవం మా మొదటిప్రాధాన్యత అని రాపిడో అధికార ప్రతినిధి తెలిపారు. రాపిడోలో నమోదయ్యే ప్రతి క్యాప్టెన్ కఠినమైన ఆన్బోర్డింగ్ ప్రక్రియల ద్వారా వెళ్ళాలని, ఇందులో సమగ్ర బ్యాక్గ్రౌండ్ ధృవీకరణ,కఠినమైన కెవైసి తనిఖీలు,ఖచ్చితమైన ఫిర్యాదు వచ్చిన వెంటనే క్యాప్టెన్ను తక్షణం సస్పెండ్ చేయడం ఉంటాయి. మహిళా ప్రయాణీకులకోసం రాత్రి 10గంటల తరువాత భద్రతా చెక్ఇన్లు, 24x7 ఇన్ యాప్ ఎస్ఓఎస్ సహాయం వేగవంతమైన స్పందనతో,ప్రతి ప్రయాణానికి ముందు వాహన,క్యాప్టెన్ వివరాలు ధృవీకరించమని నిరంతర భద్రత వ్యవస్థన్ను బలోపేతంచేస్తామన్నారు. తిరుపతి అలిపిరి పోలీస్స్టేషన్ పరిధిలో ఆటోడ్రైవర్ ఘటన రాపిడో డ్రైవింగ్లో జరగలేదని తెలిపారు.

అక్షర విన్యాసానికి కొత్త దిక్సూచి

కేవీబీ పురం, డిసెంబరు 11 ప్రభాతవార్త:

విద్యార్థుల రాత ప్రతిభను మెరుగుపరచి భవిష్యత్లో ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగేందుకు కేవీబీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూనాటి సురేష్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల రోజువారి పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా రాతాభ్యాస అభివృద్ధి తరగతులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు ప్రతి అక్షరాన్ని శుద్ధంగా, అందంగా, సరైన మెళకువలతో రాయడం నేర్పే విధంగా ప్రత్యేక పద్ధతిలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అక్షరాల రూపకల్పన, వంగింపు, గీతల సవ్యనియమం వంటి అంశాలను విద్యార్థులు పూర్తిగా అలవాటు చేసుకునేలా ప్రత్యేక రాతాభ్యాస పుస్తకాలను కూడా విద్యార్థులకు అందించి ఉన్నత భవిష్యత్కు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో శ్రద్ధ, ఏకాగ్రత, సమయపాలనతో పాటు భవిష్యత్ విద్యా ప్రయాణంలో అవసరమయ్యే ప్రాథమిక నైపుణ్యాలు పెరగనున్నాయని ఆయన పేర్కొన్నారు.

పార్టీ సభ్యులకు రాజకీయ సైద్యంతిక శిక్షణ తరగతులు

పుత్తూరు రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త:

బూర్జువా పార్టీలకు అధికారమే తప్ప ప్రజా సమస్యలు పట్టవని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్రెడ్డి అన్నారు. పుత్తూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో మహేష్ అధ్యక్షతన గురువారం పార్టీ సభ్యులకు ప్రజా సంఘాల నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. సీపీఐ కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ దోపిడీకి గురైన వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి పాలకులు రద్దు చేశారని మండి పడ్డారు. పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా కలసి వచ్చే ప్రజాస్వామ్య వాదులతో కలసి కమ్యూనిస్టు పార్టీ వెళుతుందన్నారు. ఉద్యోగ కార్మిక కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు అవసరమన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఐ నాయకులు గోపి, సల్వా రాజా చారి, మనీ, చంద్రబాబు, రమేష్, రమణ, రవి, నవీన్, అంబు, తిరుమలయ్య, కృష్ణారెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నూతన వైస్ ఎంపీపీగా శవరణ

సత్యవేడు, డిసెంబరు 11 ప్రభాతవార్త: సత్యవేడు మండల పరిషత్ పాలకవర్గానికి సంబంధించి గురు వారం మొదటి వైస్ ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన పుదుకుప్పం గ్రామానికి చెందిన శరవణను స్థానిక వైసీపీ నాయకులు పలువురు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ, సుశీల్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రఘుపతిరెడ్డి, ఏవీఎం బాలాజీ, బెల్ట్ రమేష్, బుజ్జిరెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షనన సభ్యురాలు మస్తానమ్మ, పునీత్ కుమార్, రాబర్ట్, ఎం.పి.రవి, కనకరాజు, ఎంపీటీసీలు వెంకటరత్నం,బాలయ్య మోహన్రెడ్డి, సురేంద్రరెడ్డి, నాగమ్మ, ఇంద్రాణి, సుధాకర్ తదితరులు వైస్ఎంపీపీ శరవణకు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలోనే స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, పరిపాలన అధికారి త్రివిక్రమరావు, ఎంఈవో రవి తదితరులు సత్కరించారు.

కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమం - ఎమ్మెల్యే

సత్యవేడు, డిసెంబరు 11 ప్రభాతవార్త: సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా నూతన అంగన్వాడీ సిబ్బంది నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పేదల ప్రగతికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. సత్యవేడు సీడీపీవో కార్యాలయంలో గురువారం నూతనంగా బాధ్యతల స్వీకరణచేపట్టిన అంగన్వాడీ సిబ్బందికి నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న పలు రహదారుల ఆధునికీకరణ మరమ్మతుల పనులకు నిధులు మంజూరు చేశాననిఅన్నారు. సత్యవేడు నియోజకవర్గ ప్రగతికి తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.

ఓబీఆర్ కండ్రిగ రోడ్డుకు రూ.2.28 కోట్లు మంజూరు

వడమాలపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త:

వడమాలపేట మండలం గొల్లకండ్రిగ నుంచి ఓబీఆర్ కండ్రిగ మీదుగా వసంతనగరం వరకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ.2.28 కోట్లు మంజూరైనట్లు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు. ఏళ్ళ తరబడి మరమ్మతులకు నోచుకోక రోడ్డు పూర్తిగా దెబ్బతింది. అడుగడుగునా గుంతలమయంగా మారిన రోడ్డులో ప్రయాణించే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ ప్రజలు గ్రీవెన్స్లో నగరి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో కూటమి ప్రభుత్వం తారు రోడ్డు నిర్మాణంకు రూ.2.28 కోట్ల

గూడూరు డివిజన్

గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలి

కోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త: గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలంటూ ఈ నెల 14న కోటలోని రెడ్డి కల్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు బహుజన ఐక్యవేదిక అధ్యక్షుడు మీజూరు మాధవ్ చెప్పారు. ఆ మేరకు గురువారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపకపోతే గూడూరును జిల్లా కేంద్రం చేయడానికి అన్ని రకాల ఆర్థిక వనరులు, సిలికా, ఆక్వా, క్వార్ట్జ్, క్రిస్ సిటీ, సముద్రతీరం, నిమ్మ ఎగుమతులు, త్వరలో ఏర్పాటు కానున్న దుగరాజపట్నం పోర్టు, సాగరమాల రోడ్డు, పెద్ద విద్యాసంస్థలు ఉన్నాయని చెప్పారు. గతంలో ఎన్నికల సమయంలో స్వయాన ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని, అదేవిధంగా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర సమయంలో కోటలో ఇదే హామీ ఇచ్చారని చెప్పారు. సామాన్య ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే 120కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తుందని చెప్పారు. ఆ మేరకు కోటలో ఈ నెల 14న జరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు, దళిత సంఘాలు, మీడియా, మహిళా సంఘాలు, మతసంఘాలు, విద్యార్థి సంఘాలు, వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలు రావాలని కోరారు. ఆయన వెంట పనబాక హేమంత్, పాల మల్లి తదితరులు ఉన్నారు.

ఆరోగ్య రక్షణ కొరకే సఖి సురక్ష పథకం : ఎమ్మెల్యే

వెంకటగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త: మహిళ లందరూ ఆరోగ్యంగా ఉండేందుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం సఖి సురక్ష పథకం ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో 35 సంవత్సరాలు నిండిన మహిళలకు 18 రకాల వైద్య పరీక్షలను సఖి సురక్ష పథకం ద్వారా నిర్వహించే కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. 35 సంవత్సరాల నుండి మహిళలు అనా రోగ్య సమస్యలతో బాధపడకూడదు అని ప్రభుత్వం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. బీపీ,షుగర్, కొలెస్ట్రాల్ తదితర పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనారోగ్యాలతో బాధపడుతున్న టిడిపి నాయకులు కాంతారావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఆర్ అండ్ బి డి శ్రీనివాసులు, సిఐ ఏవి రమణ, సిడిపిఓ శంషాద్ బేగం,మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు మంక్ ఆనంద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తును పొదుపు చేయండి: డిఈఈ

వెంకటగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త: వినియోగదారులు విద్యుత్తును ఒక్క యూనిట్ పొదుపు చేస్తే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంటుందని స్థానిక విద్యుత్‌శాఖ డీఈఈ శీనయ్య తెలిపారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు వెంకటగిరి పట్టణంలోని స్థానిక నదీ తీర పాఠశాల నందు విద్యార్థులకు ఇంధన పరిరక్షణ వాటి అవశ్యకతపై వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు విద్యుత్తును అందజేయాలంటే ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా పొదుపు చేసే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఈఓలు కొండయ్య, బాబయ్యలు మాట్లాడుతూ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరు విద్యుత్తును పొదుపు చేసి భావితరాలకు అండగా నిలబడాలని కోరారు. ఈ పోటీల్లో మొత్తం 113 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో రాణించిన విద్యార్థులకు ఈ సందర్భంగా మెమెంటో లతోపాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు అశోక్, రాజేష్, సబ్ ఇంజనీర్ వెంకటాద్రి, ఉపాధ్యాయులు నరేష్, వెంకటసుబ్బయ్య, శ్రీకాంత్, చాముండేశ్వరి, సుజాత, రజిని, కుమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నివేశన స్థలాల కోసం ఆందోళన

కోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త: మండలం లోని కొత్తపట్నం పంచాయతీ గోవిందపల్లి గ్రామానికి చెందిన ప్రజలు గురువారం ఇంటి నివేశన స్థలాల కోసం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. 1999వ సంవత్సరంలో 61 మంది పేదలు గోవిందపల్లి మజరా సర్వేనంబర్ 635లో రెండు ఎకరాలు ఆక్రమించుకుని ఉమ్మడిగా సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. అయితే ఆ స్థలంలో రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని, ఎవరూ సాగు చేయకూడదని బోర్డు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ రెండెకరాల భూమిలో నివేశన స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. తమకు ఎక్కడా స్థలాలు లేవని, ఆ స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.

శ్రీచెంగాళమ్మ సన్నిధిలో నెలవల కుటుంబం

సూళ్లూరుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త: శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, భర్త పార్థసారథితో పాటు గురువారం దర్శించుకున్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృతసరళ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అమ్మణ్ణిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణలతో దంపతులను దీవించి తీర్థప్రసాదాలు అందజేశారు.

పోక్సో కేసులో ముద్దాయికి జీవితఖైదు

సూళ్లూరుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని పెద్దపడవ గ్రామంలో బాలికపై లైంగిక దాడి చేసిన రాగల వెంకటరమణయ్యకు నెల్లూరు పోక్సో కోర్టు జీవిత ఖైదుతో పాటు 61 వేల 500 రూపాయలు జరిమానా విధించింది. 2021లో వరి పొలాల్లో జరిగిన దాడి, అనంతరం వారం తర్వాత మళ్లీ దాడి జరిగిన విషయం దర్యాప్తులో రుజువైంది. ఆసుపత్రి పరీక్షలు 22 వారాల గర్భం బయటపడటంతో కేసు మరింత బలపడింది. ఈ కేసును అప్పటి డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ వేశారు. ప్రస్తుత డిఎస్పీ చెంచుబాబు, సీఐ మురళీకృష్ణకోర్ట్ లైసన్ బృందం సాక్షాలను సమయానికి హాజరు చేయడంతో కోర్టులో నేర నిర్ధారణ జరిగింది.

భూసారాన్ని బట్టి ఎరువులు వాడుకోవాలి చేసుకోవాలి

బాలాయపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త: భూసారాన్ని బట్టి రైతులు ఎరువులు వాడుకోవాలని తిరుపతి వనరుల కేంద్రం సహాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి తెలిపారు. బాలాయపల్లి మండలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ భూసార పరీక్ష భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక నేను ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. తద్వారా ఆహార భద్రత మరియు ఆరోగ్య భద్రత పొందవచ్చని తెలియచేశారు. మండల వ్యవసాయాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యానగర్‌లో ట్రాఫిక్-పట్టించుకోని పోలీసులు

కోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండలం లోని విద్యానగర్‌లో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు నుంచి పార్కిల్ లారీ సర్వీసుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యానగర్ రోడ్డుపై గంటల తరబడి లారీలు దుకాణాల ఎదుట నిలిపి బస్తాలు దించడంతో లారీడ్రైవర్లకు, స్థానికులకు వివాదాలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఈ తంతు జరుగుతుంది. గతంలో విద్యానగర్‌లోని గాంధీబొమ్మ సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు విధులు నిర్వహించే వారు. అలాగే సాయంత్రం వేళల్లో పోలీసులు ట్రాఫిక్ నియంత్రించేవారు. ప్రస్తుతం పోలీసులు ఈ సెంటర్లో విధులకు రాకపోవడంతో ట్రాఫిక్ సమస్య కలుగుతుందని చెప్తున్నారు. జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుని పోలీసులను విద్యానగర్ సెంటర్లో విధులకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

13న భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

సూళ్లూరుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీతలోని 11వ అధ్యాయం విశ్వరూప సందర్శన యాగం ఘట్టంలోని శ్లోకాల కంఠస్థ పోటీలను ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ వారు గురువారం తెలిపారు. ఆరు విభాగాలుగా విభజించి ఎల్‌కెజి నుంచి వయోజన పురుషుల వరకు ఈ శ్లోకాల కంఠస్థ పోటీలను స్థానిక శ్రీసత్యసాయి మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ఈ నెల 14న బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆసక్తిగల వారు విశ్వహిందూ పరిషత్ వారిని సంప్రదించాలని కోరారు.

ఆదర్శ సమాఖ్యలుగా రూపొందాలి

సూళ్లూరుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త: వెలుగు ప్రాజెక్టు పరిధిలో ఉన్న సమాఖ్యల వారు తమ గ్రామాల్లో ఆదర్శ సమాఖ్యలుగా రూపాంతరం చెందాలని ఎపిఓ ప్రసన్నకుమారి సూచించారు. నాలుగు రోజుల పాలు జరిగే శిక్షణ కార్యక్రమాలను గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వెలుగు కార్యక్రమం ప్రారంభించిన తర్వాత మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ముందుకు పోతున్నారని తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు ఈ సమాఖ్యలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు కృష్ణయ్య, ఉమాశంకర్, సుధాకర్, మునెయ్య, సుదర్శన, జయకుమారి, కవితలు పాల్గొన్నారు.

భాషాకు ట్రస్ట్‌చే ఆర్థిక సహాయం

గూడూరు రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త: రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గూడూరు మండలం విందూరు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దురదృష్టవ శాత్తు అతను గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించు కుంటున్నాడు. అతని వైద్య ఖర్చుల కోసం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంలో 30 వేల రూపాయలను రాజానేని వెంకటేశ్వర్లు నాయుడు ద్వారా అందించారు.

హెల్మెట్ ధారణపై అవగాహన

సూళ్లూరుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు సూచనలతో సూళ్లూరుపేట పోలీసు సర్కిల్ పరిధిలో హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సీఐ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఎస్ఐ బ్రహ్మనాయుడు హెల్మెట్ ధారణపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను ద్విచక్ర వాహనాలు నడిపే వారికి పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ నెల 15వ తేదీ నుంచి తప్పకుండా హెల్మెట్ ధరించాలని లేనిపక్షంలో పెట్రోల్ బంకుల్లో పెట్రోలు పట్టరని, అలాగే జరిమానాలు విధిస్తారని వాహనదారులకు తెలిపారు.

దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు పంపిణీ

వెంకటగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త: అంతర్జా తీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగు భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని విశ్రాంత ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కొండయ్య, బాబయ్య, రిటైర్డ్ ఎంఈవో వెంకటేశ్వర్లు, భవిత ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, వెంకట రమణయ్య, ఫిజియోథెరపిస్ట్ సరిత, సిజివి గీత పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ వైరస్‌పై ఆందోళన వద్దు

గూడూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : స్క్రబ్ టైఫస్ వైరస్‌కు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలు అని ప్రాంతీయ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరిడెంట్ డాక్టర్ వెంకట చలపతి గౌడ్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆయన మాట్లాడుతూ పురుగు ద్వారా ఈ స్క్రబ్ టైఫస్ వస్తుందని, పొలాలు, ఇతర చోట్ల పనులు చేసేటప్పుడు గ్లౌజులు వేసుకోవడం, పూర్తిగా కప్పుకుంటే మేలని తెలిపారు. ఆర్ఎంఓ డాక్టర్ ప్రసన్న, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మిపతి రాజును వరించిన ఎంపీపీ పదవి

-40 ఏళ్ళ తరువాత రాజుల సామాజిక వర్గానికి దక్కిన ఎంపీపీ పదవి

విజయపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త: మండల పరిధిలో 2021లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా శ్రీహరిపురం ఎంపీటీసీగా లక్ష్మిపతి రాజును ఎన్నుకున్నారు. ఆ ఎన్నికల్లో మండలంలో మొత్తం 9 మంది ఎంపీటీసీలు వైసీపీ పార్టీకి చెందిన వారే విజయం సాధించారు. అప్పట్లో లక్ష్మిపతి రాజు ఎంపీపీ అభ్యర్థి అవుతారని అందరూ కూడా అనుకున్నారు. కానీ అనూహ్యంగా లక్ష్మిపతిరాజును తప్పించి అప్పటి ఎమ్మెల్యే రోజా ఇతరులకు కట్టబెట్టింది. ఆ తరువాత 2024 ఎన్నికల ముందు రోజాను విబేధించి లక్ష్మిపతి రాజు వైసీపీ నుంచి టీడీపీలో చేరి ప్రస్తుత ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విజయానికి కృషి చేశారు. 2021లో ఎంపీపీగా ఎన్నుకున్న ఆమెను రోజా ఒత్తిడి మేరకు రాజీనామా చేయించారు. ఇదిలా ఉండగా 9 మందిఎంపీటీసీలలో ఒకరు రాజీనామా చేయగా ప్రస్తుతం ఉన్న 8 మంది ఎంపీటీసీలలో ఎంపీపీ పదవికి గురువారం జరిగిన ఎన్నికలో నలుగురు లక్ష్మిపతి రాజుకు మద్దతు తెలపడంతో ఆయన ఎంపీపీగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ఇందిరాదేవి, రాజేంద్ర ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎంపీపీ లక్ష్మిపతిరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు సపోర్టు చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ చినబాబు, ఎంపీటీసీలు జమున, రాజగోపాల్, అంబికా, ఇతర మండల టీడీపీ నాయకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు లక్ష్మిపతిరాజును శాలువలతో సన్మానించి అభినందించారు. నగరి డీఎస్పీ మహ్మద్ అజీజ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌రాజు, కోసలనగరం, అగరం రామకృష్ణ సింగిల్‌విండో అధ్యక్షులు బాబుయాదవ్, బాబు నాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు ధనంజయ యాదవ్, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం రాజు, మండల నాయకులు లోకేష్‌రాజు, వేణుగోపాల్‌నాయుడు, దశరథరాజు, గజేంద్రనాయుడు, ముని భాస్కర్‌రాజు, సుధాకర్‌రాజు, శివలింగం, నారాయణరాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకుచే రెండు కొత్త లగేజీ తనఖీ వ్యవస్థల ఏర్పాటు

తిరుపతి, డిసెంబరు 11 ప్రభాతవార్త: కెనరా బ్యాంకు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాల్లో భాగంగా, తిరుమల యాత్రికుల ప్రయోజనం కోసం అలిపిరి సప్తగిరి తనిఖా కేంద్రం వద్ద రెండు కొత్త లగేజీ తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసింది. గురువారం టిటిడి అధికారుల సమన్వయంతో దీనిని కెనరా బ్యాంకు మెనేజింగ్ డైరెక్టర్, సిఇఓ కె.సత్యనారాయణరాజు, టిటిడీ చీఫ్ విజిలెన్స్ మరియు సెక్యూరిటీ ఆఫీసర్ కె.వి.మురళీకృష్ణలు ప్రారంభించారు.కెనరా బ్యాంకు ఎండి మరియు సిఇఓ మాట్లాడుతూ టిటిడి, కెనరా బ్యాంకు మధ్య వున్న బంధంతో స్వామివారిని సందర్శించే లక్షలాది మంది భక్తులకు ఈ సేవలు అందించండి తమకు స్వామివారి ఆశీర్వాదంగా భావిస్తున్నాము అని అన్నారు. టిటిడీ చీఫ్ విజిలెన్స్ మరియు సెక్యూరిటీ ఆఫీసర్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ కెనరా బ్యాంకు సామాజిక బాధ్యతను ప్రశంసించారు. టిటిడీ భద్రతా మౌలిక సదుపాయాలు పెంచడంలో కెనరా బ్యాంకు సహకారం మరువలేమన్నారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్, తిరుపతి సర్కిల్ రవీందర్‌కుమార్ అగర్వాల్, రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ యు.రామమోహన, డివిజన్‌ల్ మేనేజర్, తిరుమల బ్రాంచ్ మేనేజర్ బిపి జయసింహ, టిటిడి విజిలెన్స్ డిఎస్పీ గిరిధర్, సిఐ రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైద్య విజ్ఞానం పెంపు కోసమే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు

తిరుపతి హెల్త్, డిసెంబర్ 11 ప్రభాతవార్త : వైద్య విజ్ఞానం పెంపు కోసమే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ పేర్కొన్నారు. గురువారం స్విమ్స్ శ్రీ పద్మావతి వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఫిజియాలజీ విభాగం ఆధ్వర్యంలో 6వ రాష్ట్రస్థాయి హయగ్రీవ 2025 స్విమ్స్ ఎస్‌పిఎంసి డబ్ల్యూ లెక్చర్ గ్యాలరీ1 నందు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా ఆర్.వి.కుమార్, డీన్ డా.అలోక్ సచన్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డా. శిల్పా కడియాల, శ్రీ పద్మావతి వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషా కళావత్, శ్రీ పద్మావతి వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ముత్తీశ్వరయ్య కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. నాగరాజు, ఫిజియాలజీ విభాగాధిపతి డా. శరణ్ బి సింగ్, డా. శర్వాణి, అర్పణల సంయుక్తంగా జ్యోతిని వెలిగించి క్విజ్‌ను ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా.ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు యం.బి.బి.ఎస్. వైద్యకళాలల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్విజ్ కార్యక్రమాలు మన స్విమ్స్ శ్రీ పద్మావతి వైద్యకళాశాలలో నిర్వహించడం సంతోషదాయకమన్నారు. వృత్తిపరమైన మెలకువలు తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరమైనదని తెలిపారు. ఫిజియాలజి విభాగాధిపతి డా శరణ్ బి సింగ్ మాట్లాడుతూ స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫిజియాలజి విభాగం ఆధ్వర్యంలో హయగ్రీవ క్విజ్ కాంపిటీషన్‌ను నిర్వహిస్తున్నామ న్నారు. క్విజ్‌లో పాల్గొన్న వైద్యకళాశాలు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల తిరుపతి, గవర్నమెంట్ మెడికల్ కళాశాల ఒంగోలు, నారాయణ మెడికల్ కళాశాల నెల్లూరు, శ్రీ బాలాజి మెడికల్ కళాశాల రేణిగుంట, అపోలో మెడికల్ కళాశాల చిత్తూరు నుండి పాల్గొన్న 30 మందితో విద్యార్థిని, విద్యార్థులతో 10 టీమ్‌లగా విభజించి క్విజ్ కాంపెటీషన్‌ను నిర్వహించారు. ఈ క్విజ్ నందు ప్రథమ స్థానంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల తిరుపతి గంగ, ధనుశ్రీ, ఉష శ్రీ, ద్వితియ స్థానంలో అపోలో మెడికల్ కళాశాల చిత్తూరు, చాతుర్య, దీక్షిత, సాయి లీక్షిత తృతీయ స్థానంలో శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల తిరుపతి, బి. కౌసల్య, అఖిల, ఆత్మజ, నాలుగోవ స్థానంలో నారాయణ మెడికల్ కళాశాల నెల్లూరు, సాయి సంకీర్త్, హేమంత్ కుమార్, శ్రీ కర్, పోటీలలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా హిమజ, డా. సునీత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల ధర్నా

తిరుపతి విద్య, డిసెంబర్ 11ప్రభాతవార్త: చంద్రగిరి నారాయణ జూనియర్ కళాశాలలో నిన్న జరిగిన విషాద ఘటనలో ఓ విద్యార్థి రెండవ అంతస్తు నుంచి కిందపడి తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ఇంతవరకు ఆర్ఐఓ స్వయంగా విచారణ లేదా పరామర్శకు రాకపోవడం విద్యార్థి సంఘాల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ నిరక్ష్యం వైఖరి పట్ల స్పందించిన తిరుపతి విద్యార్థి సంఘాలు ఆర్ఐఓ కార్యాలయాన్ని ముట్టడించి విద్యార్థికి న్యాయం జరిగేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశాయి. ఈ ముట్టడి కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యూనివర్సిటీ ప్రెసిడెంట్ మన్నం ప్రేమ్ కుమార్, వైసిపి విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు స్వరూప్, ఎన్ఎస్ యుఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, ఎన్ఎల్ఎస్ఏ అధ్యక్షుడు సుందర్‌రాజు, బిడివిఎస్ ప్రెసిడెంట్ కొండా యుగంధర్, ఎపివిఎహెఎస్ సెక్రటరీ మునిస్వామి, ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షుడు విజయ్ ఉత్తరాది, అలాగే గోవర్ధన్ సునీల్, ధీరజ్, సతీష్ రెడ్డి, కుమార్, గౌతమ్, కార్తీక్, పునీత్, పవన్, దిలీప్, దీపక్, గణేష్, తరుణ్, అర్జున్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

దివ్యాంగులకు పుస్తకాలు అందజేత

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 11 ప్రభాతవార్త : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం గురువారం స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీశంకర్ రావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారి యొక్క ఎదుగుదలకు తల్లిదండ్రులు సహకరించాలని,ప్రభుత్వం తరఫునుండి అందిస్తున్న అన్ని సౌకర్యాలు, మినహాయింపులను అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగులు వినియోగించుకోవాలని తెలియజేశారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త డి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భవితా కేంద్రంలో వారంలో రెండు రోజులు ఫిజియోథెరపీ క్యాంపులను నిర్వహిస్తున్నామని అవసరమున్న ప్రత్యేక అవసరాలు పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ మండలంలో గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవితా కేంద్రాల సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఉయ్ సపోర్టు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసూనిసా బేగం సేవా సంస్థ వారు పుస్తకాలు స్టీల్ బాక్స్, విఎంఎస్.రోహిత్ పుట్టినరోజు సందర్భంగా భవితా కేంద్రంలో 200 మందికి భోజనాలు అందజేశారు. తహసునిసా బేగం మాట్లాడుతూ ఎక్క ప్రతిభావంతులైన పిల్లలలో కూడా టాలెంట్ ఉంటుందని వారిని ప్రోత్సహించే ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తల్లిదండ్రులు అలాంటి పిల్లల గురించి దిగులు చెందకుండా స్పెషల్ ఎడ్యుకేటర్ టీచర్స్ ద్వార